TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 99 | ఆదివారం 01-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

# మార్పు కోసం ఏడాది క్రితం ఓటేసిన రైతన్న..



**హైదరాబాద్:** ఏడాది క్రితం ఇదే రోజు మార్పు కోసం రైతు ఓటు వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏడాది క్రితం వేసిన ఓటు అభయహస్తమై రైతన్న చరిత్రను తిరగరాసిందని ప్రశంసించారు. మహబూబ్ నగర్ లో రైతన్న పండుగకు వెళ్తున్న సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద ఏడాదికి రూ. 7625, ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రూ. 10,444 కోట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలియజేశారు.

రూ. 10,547 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేశామని, ఏడాదిలో రూ. 54 వేల కోట్లతో రైతుల జీవితాల్లో పండుగ తీసుకొచ్చామని, అన్నదాతలతో కలిసి రైతు పండుగ కోసం పాలమూరుకు వస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నేడు ఆస్ట్రియా, టర్కీ రాయబారులు మర్యాద పూర్వకంగా కలిశారు%ా% హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోకు వచ్చిన ఆస్ట్రియా రాయభారి కేథరినా వెజర్ అక్కడే ఉన్న ముఖ్యమంత్రితో భేటి అయ్యారు..

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ చేపడుతున్న పలు పథకాలు, అమలు చేసున్న సంక్షమ కార్యక్రమాలను రేవంత్ ఆమెకు వివరించారు. అలాగే భవిష్యత్ ప్రణాళిలను ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అలాగే హైదరాబాద్ లో పర్యటిస్తున్న తుర్కియే దేశ రాయబారి ఫిరాట్ సునెల్ కూడా రేవంత్ తో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తోన్న కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను తుర్కియే రాయబారి గారు ఆసక్తిగా తెలుసుకున్నారు.. హైదరాబాద్‌లోని తుర్కియే ఎంబసీ కాన్సులేట్ జనరల్ ఎల్మన్ ఓహన్ , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర , ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

- ◆ ఓటు అభయహస్తమై చరిత్రను తిరగరాసిన ఘనత
- ◆ ఏడాదిలోనే రైతు రుణమాఫీ..
- ◆ రైతన్నల కోసం రూ. 54 వేల కోట్ల ఖర్చు
- ◆ అన్నదాతల సంతోషం కోసం మహబూబ్ నగర్ వస్తున్నా
- ◆ రేవంత్‌తో ఆస్ట్రియా, తుర్కియే రాయబారుల భేటి..

# డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధం చేయాలి సీఎం చంద్రబాబు

- బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను
- మరి కొన్ని గంటల్లో తీరం చేరే అవకాశం
- తుపానుపై సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష
- జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులకు దిశానిర్దేశం
- ఆకస్మిక వరదలు వస్తాయన్న సమాచారం ఉందని వెల్లడి
- అన్ని స్థాయుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచన




బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఫెంగల్ తుపాను తీరం దిశగా దూసుకువస్తోంది. ఈ తుపాను ప్రభావం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష చేపట్టారు. సీఎంవో అధికారులు, ఏపీ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఏపీఎస్డీఎంఏ), జిల్లా కలెక్టర్లు, రియల్ టైమ్ గవర్నెన్స్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. మరికొన్ని గంటల్లో తుపాను తీరం చేరనుందని, అన్ని స్థాయుల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో ఆకస్మిక వరదలు సంభవిస్తాయన్న సమాచారం ఉందని, ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం నివారణకు ముందు నుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయ చర్యలు,

మిగతా 2లో

# బీభత్సం సృష్టిస్తున్న ఫెంగల్ తుఫాను..

- ఎయిర్ పోర్ట్ మూత



**తమిళనాడు :** ఫెంగల్ తుపాను ఈ సాయంత్రం తీరం దాటనున్న నేపథ్యంలో తమిళనాడు రాజధాని చెన్నై సహా పొరుగున ఉన్న పుదుచ్చేరిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కరైకల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం సమీపంలో నేటి సాయంత్రం తుపాను తీరాన్ని దాటే అవకాశం ఉంది. తుపాన్ ప్రభావంతో గత రాత్రి భారీగా వర్షాలు కురుస్తున్నాయి.. ఈ భారీ వర్షాలు జీవనాన్ని అతలాకుతలం చేశాయి. చెన్నై విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో తాత్కాలికంగా ఎయిర్ పోర్ట్ ను మూసివేశారు.. చెన్నైకు వచ్చే విమానాలను దారి మళ్లించారు.. భారీ వర్షం కారణంగా చెన్నై ఎయిర్‌పోర్టులో పది విమానాల రాకపోకలు రద్దయ్యాయి. విమానాలను రద్దు చేసినట్టు ఇండిగో ప్రకటించింది. అబుదాబి నుంచి చెన్నై రావాల్సిన ఇండిగో విమానం (6ఈ1412)ను బెంగళూరుకు మళ్లించారు. ఎడతెరిపి లేకుండా

మిగతా 2లో

# అమావాస్య ఎఫెక్ట్.. కొనసాగుతున్న మహా సస్పెన్స్..



**మహారాష్ట్ర :** మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక సమావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే మహాయుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢిల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి.. ఆదివారం నాటి మీటింగ్‌కు హాజరవుతారంటూ శివసేన నేతలు చెబుతున్నారు. అయితే షిండే ఇంకా అసంతృప్తితో ఉన్నారని పొలిటికల్ సర్కిల్‌లో రకరకాల చర్చలు

మిగతా 2లో

# టీజీపీఎస్‌సీ కొత్త ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం

- ★ బుర్రా వెంకటేశం నియామకాన్ని ఆమోదించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ★ 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం
- ★ రాజ్‌భవన్ సెక్రటరీ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా విధులు
- ★ డిసెంబర్ 3తో ముగియనున్న ప్రస్తుత ఛైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి పదవీ కాలం



**హైదరాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) ఛైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితుల య్యారు. ఈ నియామకాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శనివారం ఆమోదించారు. ప్రస్తుత ఛైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి పదవీ కాలం డిసెంబర్ 3తో ముగియనుంది. అందుకే కొత్త ఛైర్మన్ నియామకానికి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించగా,

మిగతా 2లో

# శత్రు దేశాలపై దాడి చేసే హక్కు రష్యాకు ఉంది: కిమ్ జోంగ్ ఉన్



- అమెరికా దాని మిత్ర దేశాలు ఉక్రెయిన్ కు దీర్ఘశ్రేణి క్షిపణులు అందించాయన్న కిమ్
- రష్యాపై దాడికి ప్రేరేపించాయని మండిపాటు
- రష్యాతో అన్ని రంగాల్లోనూ బంధాలను విస్తరించుకుంటామని వెల్లడి

2

# అబద్ధాలు ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు పబ్బం గడుపుకుంటున్నారు: మహేశ్ కుమార్ గౌడ్

2




# ప్రధాని మోడీ, అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు : రాహుల్ గాంధీ




2లో



# రైతులను మోసం చేసి.. విజయోత్సవాలా?

- హరీశ్ రావు

**హైదరాబాద్:** సాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతు బంధు పథకాన్ని శాశ్వతంగా బంధు పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ. 500 బోనసే మేలు అంటూ, రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనాకాలం పూర్తి సందర్భంగా విజయోత్స వాలను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో హరీశ్ రావు కాంగ్రెస్ పాలనను విమర్శిస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు.. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం

మిగతా 2లో

# బీభత్సం సృష్టిస్తున్న ఫెంగల్ తుఫాను..

కురుస్తున్న వాన కారణంగా తమిళనాడులోని ఏడు తీర ప్రాంతాల్లో ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీచేసింది. తుపాను పుదుచ్చేరి తీరాన్ని తాకే సమయంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సబర్బన్ పరిధిలోని అన్ని లోకల్ రైళ్ల సర్వీసులను కుదించారు. చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలను మూసివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రం హోం చేసుకోవాలని సూచించింది. చెన్నైతోపాటు సమీపంలోని చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూరు, మయిలదుతురై, నాగపట్టణం, తిరువూరు వంటి డెల్టా జిల్లాల్లో ఈ ఉదయం నుంచి కుండపోత వర్షం కురుస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రధాన రోడ్లపై ప్రజా రవాణాను ప్రభుత్వం నిలిపివేసింది. తమిళనాడు వ్యాప్తంగా 2,220 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే 500 మందిని వాటిలోకి తరలించారు. పెంగల్ తుఫాన్ ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. తుఫాన్ ప్రభావంతో పెన్నా పరివాహక ప్రాంతాలలో ఆకస్మిక వరదలు వస్తాయంటూ కేంద్ర జల శక్తి శాఖ తిరుపతి, నెల్లూరు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. పెన్నా నదితో పాటు దాని ఉపనదుల సమీపాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేసింది . ఇక తిరుపతిలో గత రాత్రి నుంచి వర్షం కురుస్తుడంటంతో టిటిడి అధికారులు అప్రమత్తమయ్యారు.. పాపవినాశనం, శ్రీవారి పాదాలు నడక మార్గాలను మూసివేశారు. ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీఎం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు.

# అమావాస్య ఎఫెక్ట్.. కొనసాగుతున్న మహా సస్పెన్స్..

వినిపిస్తున్నాయి. షిండే అలిగారని.. ప్రభుత్వ ఏర్పాటు చర్యలపై ఆయన అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై ఎమ్మెల్యే, శివసేన అధికార ప్రతినిధి సంజయ్ శిర్సత్ కీలక వ్యాఖ్యలు చేశారు. షిండేకు ఉపముఖ్యమంత్రి పదవి తగదని.. ఇదివరకే ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అది సరికాదంటూ సంజయ్ అనడం చర్చనీయాంశమైంది.

ఇక కూటమిలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. కొన్ని మంత్రి పదవుల కేటాయింపు విషయంలో మిత్రపక్షాల మధ్య ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నట్లు తెలుస్తోంది. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా అజిత్ పవార్, షిండేలు పదవులు చేపట్టడం దాదాపు ఖరారు అయినట్లే కనిపిస్తుంది. కేబినెట్‌లో బీజేపీకి 22 బెర్త్‌లు, శివసేనకు 12, ఎన్సీపీకి 9 పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉంది. కీలక హోంశాఖను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే శివసేనకు పట్టణాభివృద్ధి, ప్రజాపనుల శాఖలు.. ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించే ఛాన్స్ ఉంది. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఉత్కంఠ కొనసాగుతోంది. తెరపైకి మరో కొత్త పేరు వచ్చింది. ముఖ్యమంత్రి రేసులో బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు బీజేపీ పుణే ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహల్ పేరు వినిపిస్తోంది. మహారాష్ట్ర కొత్త సీఎంగా మోహల్ బాధ్యతలు చేపట్టనున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.

ఈ ప్రచారంపై స్వయంగా కేంద్రమంత్రి స్పందించారు. సీఎం రేసులో తన పేరు ఉందంటూ జరుగుతోన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. అవన్నీ కేవలం ఊహాగానాలే అన్నారు. ముఖ్యమంత్రి ఎవరనేది తేల్చేది సోషల్ మీడియా కాదని... బీజేపీ పార్లమెంటరీ బోర్డు తేలుస్తుందన్నారు. ఫడ్నవీస్ నేతృత్వంలో మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ పోరాడి అద్భుత విజయం సాధించిందన్నారు. ప్రజలు చారిత్రాత్మక తీర్పును ఇచ్చారని వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా, ఏక్‌నాథ్ షిండేను ముఖ్యమంత్రిగా కొనసాగించడానికి బీజేపీ విముఖత చూపిస్తోంది. దీంతో తెరపైకి ఫడ్నవీస్‌తో పాటు మురళీధర్, వినోద్ తావ్డే, రాధాకృష్ణ తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. వీరి పేర్లను కూడా అధిష్ఠానం పరిశీలిస్తుందని వార్తలు వస్తున్నాయి. సీఎం కోసం మరొకరి పేరును పరిశీలించే క్రమంలో ఫడ్నవీస్‌కు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించే అవకాశముందని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లుగా మీడియాలో వార్తలు మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం... షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడంషిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహొల్ స్పందించారు..

(ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..

**మురళీధర్ ట్వీట్..** "బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్ధరహితం." అంటూ మురళీధర్ మోహొల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్రపక్షాలు – ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా వికాస్ అఘాడి కూటమి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది.. శివసేన (20 సీట్లు, కాంగ్రెస్ 16, (శరద్ పవార్ వర్గం) 10 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.

చారిత్రాత్మకమైన ఫలితాన్ని పొందినప్పటికీ, ఓట్ల లెక్కింపు ముగిసిన ఏడు రోజుల తర్వాత మహాయుతి కూటమి ముఖ్యమంత్రిపై నిర్ణయం తీసుకోలేదు. ఏక్‌నాథ్ షిండేను నియమించేందుకు బీజేపీ విముఖత చూపడంతో ఆయన అసంతృప్తితో ఉన్నారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నారు. వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే-పాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.. అయితే.. ఫడ్నవీస్ సీఎంగా ఉంటారని.. డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్ పవార్ ఉంటారంటూ పేర్కొంటున్నారు.. దీనిపై క్లారిటీ రావాలంటే మరో మూడు రోజులు ఆగాల్సిందే..

## డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధం చేయాలి సీఎం చంద్రబాబు

పునరావాస కార్యక్రమాలకు సమాయత్వం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తుపాను నేపథ్యంలో, ధాన్యం రైతులు ఆందోళన చెందుతున్నారని, కచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలని తెలిపారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లో అంచనా వేసి, వచ్చిన సమాచారానికి అనుగుణగా చర్యలు చేపట్టాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్ని స్థాయుల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

## టీజీపీఎస్సీ కొత్త చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

45 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. వారిలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, వివిధ వర్సిటీల ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. చివరికి బుర్రా వెంకటేశం పేరును సీఎం ఎంపిక చేసి, నియామక ఫైల్‌ను గవర్నర్‌కు పంపగా ఆయన ఆమోదించారు. ఇక బుర్రా వెంకటేశం 1968 ఏప్రిల్ 10న తెలంగాణలోని జనగామ జిల్లాలో జన్మించారు. 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన... రాజ్‌భవన్ సెక్రటరీ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పని చేశారు.

ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో చదువుకున్నారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు కలెక్టర్ అయ్యారంటూ బుర్రా వెంకటేశం గురించి పలు వేదికలపై ప్రస్తావించారు.

## రైతులను మోసం చేసి.. విజయోత్సవాలా?: హరీశ్‌రావు

రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని చెప్పారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమన్నారు. "రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ. 26 కోట్లు మాత్రమే. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ. 7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. మీరు మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ. 15,000 చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుంది. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ ముందే హెచ్చరించారు. అనుకున్నట్టే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నది. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా?. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి?. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి?. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇవాళ మహబూబ్ నగర్ లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

## శత్రు దేశాలపై దాడి చేసే హక్కు రష్యాకు ఉంది: కిమ్ జోంగ్ ఉన్

**ఉత్తరకొరియా :** ఆత్మరక్షణ కోసం శత్రు దేశాలపై దాడి చేసే హక్కు రష్యాకు ఉందని ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ అన్నారు. అమెరికా దాని మిత్ర దేశాలు ఉక్రెయిన్ కు దీర్ఘశ్రేణి క్షిపణులను అందించి... రష్యాపై దాడి చేసేందుకు ప్రేరేపించాయని కిమ్ విమర్శించారు. శత్రువులపై రష్యా కూడా ప్రతీకార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. శత్రువులపై దాడి చేసే హక్కు రష్యాకు ఉందని అన్నారు. రష్యాతో సైనిక సంబంధాలతో పాటు అన్ని రంగాల్లో బంధాలను విస్తరించుకుంటామని చెప్పారు.

కిమ్ జోంగ్ ఉన్ తో రష్యా రక్షణ మంత్రి ఆంద్రీ బెలౌసోవ్ సమావేశమయ్యారు. బెలౌసోవ్ బృందానికి ఉత్తరకొరియా రక్షణ మంత్రిత్వ శాఖ విందు ఏర్పాటు చేసింది. ఈ విందుకు కిమ్ జోంగ్ ఉన్ వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేసినట్టు కొరియా అధికారిక మీడియా వెల్లడించింది. మరోవైపు, ఉక్రెయిన్ తో యుద్ధం చేస్తున్న రష్యాకు కిమ్ జోంగ్ ఉన్ సైనిక సాయాన్ని అందిస్తున్నారు. 10 వేలకు పైగా సైనికులను రష్యాకు పంపించారు. రష్యాకు ఉత్తరకొరియా సైనికులను పంపడాన్ని అమెరికా తప్పుపట్టింది. ఈ క్రమంలో రష్యా-ఉత్తరకొరియా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. కిమ్ సైనిక సాయానికి బదులుగా ఉత్తరకొరియాకు యాంటీ మిస్సైల్ సిస్టమ్ ను రష్యా పంపించింది.

## ఆ 9 జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు.. రెడ్ అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం!

ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు ఇవాళ సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు..బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంచల్ తుఫాను కారణంగా తమిళనాడులోని ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు ఇవాళ సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది.



అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. .తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై,వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## ఫుడ్ పాయిజనింగ్ చేశాననడానికి ఆధారాలు ఉంటే కొండా సురేఖ సీబీఐకి ఇవ్వాలి: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనల వెనుక తన హస్తం ఉందంటూ మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేశారని, ఆధారాలు ఉంటే విచారణ కోసం సీబీఐకి ఇవ్వాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ గురుకుల బాట అనే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.

గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. గురుకుల బాట అని తాము కార్యక్రమాన్ని చేపట్టగానే కాంగ్రెస్‌కు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నట్లు కొండా సురేఖ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు కొండా సురేఖను గతంలో తిరస్కరించారని వ్యాఖ్యానించారు. మహిళలపై ఆమె చేసిన వ్యాఖ్యలకు గాను కేసు పెట్టాలని కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. ఆమెకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు.

గతంలో తాను ఐపీఎస్ అధికారిగా పని చేశానని.. తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు కూడా ఇచ్చిందన్నారు. తాను ఏడేళ్ల సర్వీస్‌ను వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనపై ఆరోపణలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విచారణకు సిద్ధమని సవాల్ చేశారు.

## అబద్దాలు ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు పబ్బం గడుపుకుంటున్నారు: మహేశ్ కుమార్ గౌడ్

- బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- బీఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని వ్యాఖ్య

**హైదరాబాద్:** బీఆర్ఎస్ పాలనలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్లదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని మంచి పనులు చేస్తున్నా బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. గాంధీ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మనం చేసిన పనులను చెప్పుకోకపోతే వెనుకబడిపోతామని పార్టీ కేడర్ కు సూచించారు. బీఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందని అన్నారు. మతతత్వ ప్రచారంతో బీజేపీ లబ్ధి పొందుతోందని చెప్పారు.

## ప్రధాని మోడీ, అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు : రాహుల్ గాంధీ

**కొజికోడ్ :** ప్రధాని నరేంద్ర మోడీ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం ఆరోపించారు. "లోక్ సభలో మేము రాజకీయ సిద్ధాంతాలపై పోరాడుతున్నాము. మేమేమో అనుభూతులు, భావోద్వేగాలు, ప్రేమ వంటి వాటి గురించి మాట్లాడుతున్నాం. కానీ వారేమో విద్వేషం, క్రోధం, విభజన, హింస గురించి మాట్లాడుతున్నారు. అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగం చెబుతోంది. ఇతర భారతీయలకు భిన్నంగా అదానీని మాత్రం ప్రత్యేకంగా చూస్తామని ప్రధాని మోడీ అంటున్నారు" అని రాహుల్ గాంధీ వాయనాడ్ లో జరిగిన బహిరంగ సభలో తెలిపారు. "అమెరికా అదానీని ఆరోపిని చేసినప్పటికీ, దోషిగా చేసినప్పటికీ అదేమంత విషయం కాదని మోడీ అంటున్నారు. మన దేశంలో మాత్రం అతడిని దోషిని చేయమంటున్నారు" అని రాహుల్ గాంధీ అన్నారు. లంచం కేసులో అమెరికా ప్రాసిక్యూటర్లు అదానీని దోషిగా తేల్చారు. ఆయనపై కేంద్రం కఠిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.రాహుల్ గాంధీ బిజెపి మీద దాడి చేస్తూ వారి వద్ద డబ్బు, ఇంటెలిజెన్స్ సంస్థలు, సిబిఐ, ఈడి, ఐటి వంటివన్నీ ఉన్నాయి. కానీ మా దగ్గర కేవలం ప్రజల భావోద్వేగాలున్నాయి. మేము బిజెపి సిద్ధాంతాలను ఓడిస్తామన్న విశ్వాసం మాకుంది" అన్నారు. "ప్రియాంక గాంధీ మీ పార్లమెంటు ప్రతినిధి. మీరామెను ఎన్నుకున్నారు. ప్రజల్లో ఉన్న అభిమానం ప్రియాంక గాంధీని ఎంపీని చేసిందని నేను భావిస్తున్నాను" అంటూ రాహుల్ గాంధీ తెలిపారు.

## వామ్మో పులి.. యానిమల్ ఈటర్ నుంచి మ్యాన్ ఈటర్‌గా మారిన బెబ్బులి..!



నవంబర్ నెల నుండి మొదలవుతున్న పులి రక్త దాహం చలికాలమంతా సాగుతుండడంతో అటు చలి నుండి ఇటు పులి నుండి కాపాడుకోలేక ప్రాణాలు వదిలేస్తున్నారు గిరిజనులు.అడవుల జిల్లా ఆదిలాబాద్ ప్రజలు నవంబర్ నెల పేరెత్తితేనే గజగజవణికిపోతున్నారు. ఒకటి కాదు రెండు కాదు నాలుగేళ్లుగా ఈనెల ఆ జిల్లా వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఒకటో రెండో ఊర్లను కాదు ఐదారు మండలాలనే గజగజ వణికిస్తోంది. పనులకు వెళ్లాలన్నా.. బడులకు వెళ్లాలన్నా భయంతో వణికిపోక తప్పడం లేదు. కారణం ఏంటో తెలుసుకోవాలనుకుంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!నవంబర్ వచ్చిందంటే అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్‌ను చలి వణికిస్తోంది. అయితే గత నాలుగేళ్లుగా ఈ ప్రాంతాన్ని చలి మాత్రమే కాదు మృగరాజు పులి కూడా గజగజ వణికిస్తోంది. వణికించడం అంటే అలా ఇలా కాదు ఏకంగా ప్రాణాలే తీసేస్తోంది. పశువులు, మనుషులు అన్న తేడా లేదు.. రక్తం రుచి మరిగిన బెబ్బులి ఎదురు పడ్డ ప్రతి ప్రాణిని హతం చేస్తోంది. నక్కినక్కి పంజా విసిరి ప్రాణాలు తోడేస్తుంది. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏడాది కి ఒకరు అన్నట్టుగా నాలుగేళ్లలో పులి ఆకలికి నలుగురి ప్రాణాలు గాల్లో కలిశాయి. ఇక్కడితోనే మ్యాన్ ఈటర్ ఆట ఆగిపోతుందన్న నమ్మకం లేదంటోంది కాగజ్ నగర్ కారిడార్ ప్రాంత జనం. 2020 నుండి మొదలైన పులుల దాడులు.. స్టిల్ కంటిన్యూ అన్నట్టుగానే సాగుతున్నాయి. కాగజ్ నగర్ కారిడార్ లోని దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన సిడం విఘ్నేశ్ (20 ) అనే యువకుడిని 2020 నవంబర్ 11 న పులి దాడి చేసి హతమార్చింది.

ఆ ఘటన మరువక ముందే అదే నెలలో కాగజ్ నగర్ డివిజన్ పెంచికల్ పేట్ మండలం కొండపల్లిలో నవంబర్ 29 న చేనులో పత్తి ఏరుతున్న పసుల నిర్మల(19) అనే యువతిపై పులి దాడి చేసి పొట్టన పెట్టుకుంది. ఈ రెండు ఘటనలు మరువక ముందే 2022 లో కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖానాపూర్ శివారు అటవి ప్రాంతంలో నవంబర్ 16న వాంకిడి మండలం చౌపన్ గూడ పరిధిలోని ఖానాపూరు కు చెందిన గిరిజన రైతు సిడాం భీము(69) పై పంజా విసిరి హతం చేసింది పులి. తాజాగా నవంబర్ 29 న కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ , బెంగాలీ క్యాంప్ విలేజ్ నెంబర్ 9-11 మధ్య అటవీ సమీపంలోని పత్తి చేనులో పత్తి పనులు చేస్తున్న మోర్ల లక్ష్మి(21) అనే యువతిని బలి తీసుకుంది బెబ్బులి. ఇలా వరుస దాడులతో కాగజ్ నగర్ కారిడార్ జనం భయంతో వణికిపోతోంది. ఎటు వైపుపులివచ్చి దాడి చేస్తుందో ఎక్కడ ప్రాణాలు గాల్లో కలుస్తాయో అని భయంతో వణికిపోతోంది ఈ ప్రాంతం.మనుషులపై దాడి చేసి చంపేస్తున్న బెబ్బులుల తీరుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. భారీ ఆకారం, భీకరమైన గాండ్రింపులతో వెళ్తున్న క్రూర మృగాన్ని చూస్తూ ఆందోళన చెందుతున్నారు గిరిజనులు. నవంబర్ నెల పత్తి పనులకు కీలకం కావడం.. ఉమ్మడి ఆదిలాబాద్ అటవి సమీప ప్రాంతాల్లోని పత్తి చేళ్లను ఏపుగా పెరిగి దండిగా పత్తి పండటం.. ఆ పత్తిని ఏరేందుకు సమీప ప్రాంతాల నుండి వస్తున్న వ్యవసాయ కూలీలపై పులి దాడులు చేయడం పరిపాటిగా మారిపోతున్నాయి.

## ఆర్ఎస్పీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ మంత్రులకు సవాల్

### బిఆర్ఎస్ నాయకులు భూక్య జంపన్న



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట అనగానే కాంగ్రెస్ మంత్రులు ఆర్ఎస్పీ పై మతిస్థిమితం లేని మాటలు మాట్లాడం సరికాదు,మీకు దమ్మొంటే ఆధారాలు చూపించండి అంతే గానీ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకునేదే లేదు అన్ని అన్నారు.కెసిఆర్ నాయకత్వం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఇలాంటి ఆహారం అందేదో పిల్లలను అడిగిన చెప్తారు అంతేగాని మీరు చేసిన తప్పులను తప్పించుకోవడానికి గురుకులాల్లో అద్భుతాలు సృటించిన ఆర్ఎస్పీ పై తప్పుడు విమర్శలు చేయడం సరికాదు అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండారపు రాజు , శ్రీను రెడ్డి , విక్రమ్ యాదవ్,అన్నారపు నాగార్జున,శ్రీకాంత్, బాదావత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**విద్యార్థులకు నాణ్యతమైన రిచ్కరమైన బోజనం అందిం చాలి దిలావపూర్ ఎంపీవో పాఠశాలను సందర్శించే శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమై న భోజనం అందించాలని అన్నారు దిలాల్పూర్ మండల కేంద్రంలో జీలా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని ప్రభుత్వ పాఠశాల హెడ్మాడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు విద్యార్థులకు ప్రతినిత్యం మెనో ప్రకారం నాణ్యమైన భోజనం సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది నిర్మల్ జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.

## సిసి రహదారుల నిర్మాణాలకు నాందిపలికిన ఎమ్మెల్యే



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బిసి మర్రిగూడెం గ్రామమంనందు సుమారు 25 లక్షల అంచనా వ్యయంతో కూడిన అంతర్గత సిసి రహదారుల నిర్మాణ శంకుస్థాపనలకు హాజరై అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రజానాయకులు భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకటరావు.ఈ కార్యక్రమంలో వెంకటా పురం మండల సంబధిత పంచాయతీ రాజ్ అధికారులు, ఇతర మండల అధికారులు,పోలీస్ అధికారులు, సిబ్బం ది, మండల పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు,అభిమానులు సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బస్తి కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నం

### - ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి

### - ఖాజగూడలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట

**శేరిలింగంపల్లి (మన వెలుగు) నవంబర్ 30 :**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖజాగూడ లో ప్రజల సమస్యలను పరిష్క రించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఖాజాగూడ కాలనీ వాసులు తీసుకొని రాగా వారు తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జిహెచ్ఎంసి జలమండలి అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికా రులతో చర్చించారు.వెంటనే కొత్త భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను సీసీ రోడ్డులు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ సంద ర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడు తూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని



సంప్రదించాలని స్థానికు లకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ కార్య క్రమంలో జలమండలి డీజీఎం నరేంద్ర రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత,రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు, కృష్ణ యాదవ్, సంజీవ,శేఖర్, దుర్గ రామ్, సీనియర్ నాయకురాలు భారతి భాయి,నిర్మల, ఇందిరా, జిహెచ్ఎం సి వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, సూపర్వైజర్ పవన్, మహేష్ రెడ్డి,స్థానిక నేతలు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొ న్నారు.

# డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో డిసెంబర్ 1 నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయో త్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్ధికరించాలని అన్నారు. డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాధమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసర చన పోటీల, నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి పనుల కు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగు తుందని అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశిం చారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్ , జిల్లా అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడిఓ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ కోసం నిధులు మంజూరు



### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**ముధోల్ (మనవెలుగు) నవంబర్ 30 :**ముధోల్ నియోజకవర్గంలోని భైంసా పట్టణంతోపాటు వివిధ మండలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వస్తువుల కోసం ప్రభుత్వం ఐదు కోట్ల 94 లక్షల 61 వేయిల రూపాయల నిధులు జీవో నెంబర్ 892 ఈ నెల 26న ద్వారా మంజూరు చేసిందని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. ముధోల్ తో పాటు భైంసా ఇతర గ్రామా ల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు పై నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర- రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నిధుల మంజూరు చేయడంతో త్వరలోనే టెండర్ పిలిచి పనులను సైతం ప్రారంభిస్తామని వెల్లడించారు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం




**ముధోల్ (మనవెలుగు) నవంబర్ 30 :**రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని రైతు వేదికలో శనివారం రైతు పండుగను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని తెలిపారు. రైతులకు ఒకే సారీ రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేసిందని అన్నారు. అలాగే సన్నధాన్యానికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని క్వింటాలుకు రూ. 500 బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు. ఇంకా రైతు భరోసా వచ్చే జనవరి రెండవ వారం నుంచి ఇస్తుందని అన్నారు. ఇంకా రైతు బీమా, జీఎస్టీ లేని వ్యవసాయం, ఎరువులు, విత్తనాలు అందిస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటకు మద్దతు ధర కల్పించడంతోపాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా సహకార సంఘాల ఆధ్వర్యం లో సూర్య కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతులకు అన్ని విధాల ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తుందని వెల్లడించారు. రైతన్నకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు పంటల వ్యర్థాలు కాల్చకుండా తిరిగి ఎరువుగా మల్చుకొని పంట దిగుబడిని పెంచుకోవాలన్నారు. ఇవన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వరాలుగా ఇస్తుందని అందుకే మండలంలో రైతుల ఆధ్వర్యంలో రైతు పండుగను జరుపుకున్నావని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంనాథ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ప్రేమనాథ్ రెడ్డి, కిషన్ పతంగే, రావుల శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ అజీజ్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని బిఆర్ఎస్ నేతలు

### గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని బిఆర్ఎస్ నేతలు

### రాజకీయం చేస్తూ ముసలి కన్నీరు కారుస్తున్నారు

### సత్యం శ్రీరంగం

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 30 :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బిఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చొని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మక్కై ఫుడ్ పాయిజన్ కుట్రలు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసిఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుం టున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతోమంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించు కోలేదు కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ముసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు



చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బిఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్ట మైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేనే సర్పంచ్....?

**నిర్మల్ జిల్లా ప్రతినిధి (మన వెలుగు):**గ్రామపంచాయతీ ఎన్నికలకు ఇటు ప్రభుత్వం,అటు రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మర కసరత్తు చేస్తున్నాయి.వచ్చే జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయని అధికార వర్గాలు చెప్తున్నాయి.అంతా అనుకున్నట్లు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ రిలీజ్ చేసి, సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి,మూడు దశల్లోఎన్నికలు పూర్తిచేసేలా పక్కా ప్రణాళికలతో ఉన్నారు. ఇప్పటికే కులగణన 95 శాతానికి పైగా పూర్తిచేసిన ప్రభుత్వ యంత్రాంగం డాటా ఎంట్రీ చేసే పనిలో బిజీగా ఉంది. వారంలో కులాల వారీగా వివరాలు ప్రభుత్వానికి అందజేసే అవకాశముంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్ ల పదవీకాలం ముగియగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది.

**ప్రజల ఓటు ఎటువైపు..బాసర సర్పంచ్ పదవికి తీవ్ర పోటీ...?**

గతంలో పని చేసిన సర్పంచ్ అభ్యర్థులకేనా, లేదా నూతనంగా వచ్చే సర్పంచ్ అభ్యర్థికి పట్టం కడతార...? ఆసక్తిగా మారిన బాసర సర్పంచ్ పదవి..? నిర్మల్ జిల్లా బాసర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్ జాబితాను అధికారులు పూర్తి చేశారు.గతంలో 5133 మంది ఓటర్లు ఉండగా ఈ సంవత్సరం పురుషులు 3143 మహిళలు 3473 మంది మొత్తం గాను 6,616 మంది బాసర మేజర్ గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో ఉన్నా రు. ఇక సర్పంచ్ పోటీలకు మాత్రం వార్డ్ మెంబర్ గా పని చేసిన సభ్యులు, అదేవిధంగా గ్రామంలోని యువతి, యువకులు ప్రతి ఒక్కరు పోటీ చేసేందుకు ముందుకు రావడంతో నేనా నువ్వా అన్నట్టుగా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.మరి గ్రామ ప్రజలు పట్టం ఎవరికి కడతారో ఇంకా కొన్ని రోజులు వెయిట్ చేయవలసి ఉంటుంది..? స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుండడంతో ముధోల్ నియోజకవర్గంలోని బాసర మండల పరిధిలోని గ్రామాల్లో క్రమంగా రాజకీయా లు వేడెక్కుతున్నాయి. రానున్న సంక్రాంతికి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి ఫిబ్రవరి 2వ వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవం తం చేయడంతో పల్లెల్లో ఎక్కడ చూసినా స్థానిక ఎన్నికల చర్చే నడుస్తోంది.జడ్పీటీసీ, ఎంపీపీ,ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల పదవులపై ఆశలు పెంచుకున్న మండల, గ్రామస్థాయి నాయకులు ఎన్నికలకు సన్నద్ధమవుతు న్నారు. వారి వారి పార్టీల అగ్రనేతల కోసం బరిలోనిలిచే నేతలు ఎత్తుగడలు సాగిస్తున్నారు. మరోవైపు ఈసారి ఎన్నికల నిర్వహణకు ఖర్చు కూడా బాగానే అవుతుందని అంచనాకు వచ్చిన కొందరు నేతలు.అప్పుడే అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.అధికార యంత్రాం గం ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లలో సన్నద్ధమైంది. ఈమేరకు జనవరి 14న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికే షన్ వెలువడే అవకాశం ఉందని పార్టీల నేతలు భావిస్తు న్నారు.

**రిజర్వేషన్లపై ఆందోళన....?**

సమగ్ర కులగణన సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకనుగుణంగా కార్యాచరణ రూపొంది స్తున్నట్లు సమాచారం.పంచాయతీ




వార్డులు మొదలుకొని జడ్పీ చైర్మన్ స్థానం వరకు రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది.కులగణన నేపథ్యంలో బీసీలకు అన్ని స్థాయిల పదవుల్లో రిజర్వేషన్లు పెరిగే అవకాశముంది.దాంతో ఆ సామాజికవర్గం వారు బరిలో నిలిచేందుకు అప్పుడే ఉత్సాహం కనబరుస్తున్నారు.సర్పంచ్, ఎంపీటీసీ,ఎంపీపీ, జడ్పీటీసీ పదవులపై ఆశలు పెట్టుకొని వివిధ ప్రధాన పార్టీల్లో ఏళ్లకాలంగా ఉత్సాహంగా పనిచేస్తూ డబ్బు ఖర్చుకు వెనుకాడకుండా ముందుకెళ్లే నేతలు రిజర్వేషన్లు మారితే తమకు అవకాశం దక్కుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా సర్పంచ్ పదవికి పార్టీ బీఫామ్ కూడా ఉండదు కాబట్టి ఎక్కువ మంది పోటీపడి బరిలో నిలిచే అవకాశం కనబడుతుంది.

# ప్రాణదాత కటుకం గణేష్ కు చిరు సన్మానం



**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 30 :**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత కటుకం గణేష్ కు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు చిరు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పో యిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభిం చిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్ర మాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, గంగుల రాంగోపాల్, ప్రజాపక్షం ఆర్ సి రిపోర్టర్ మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ఘనంగా

## - కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 30 :**డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి ,సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందని అన్నారు. డిసెంబర్ 2న 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కళాశాలలను,213 నూతన అంబులెన్స్ , 33 ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ లు ప్రారంభిస్తారని అన్నారు. డిసెంబర్ 3న హైదరాబాదులో నిర్మించిన అరంఘర్ నుంచి జూ పార్క్ ఫ్లై ఓవర్, 485 ఎం.ఎల్.డి సామర్థ్యం గల 6 ఎస్టిపి, 150 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు, 17 కోట్లతో చేపట్టిన వర్షపు నీరు నిల్వ స్ట్రక్చర్స్ ప్రారంభిస్తారని, అదే సమయంలో కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ పనులు, 5942 కోట్లతో చేపట్టే హెచ్.సి.ఐ.టి.ఐ పనులు, 586 కోట్లతో చేపట్టే ఎస్.ఎన్.డి.పి పనులు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేయడం, మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ ల నిర్వహణ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్, పిపిఈ పంపిణీ , అమృత పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.డిసెంబర్ 4న హైదరాబాదులో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోనా నెక్ శంకుస్థాపన, వర్చువల్ సఫారీ థీం పార్క్, వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభిస్తారని, అదే రోజు సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి 9007 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ 5న హైదరాబాద్ మాదాపూర్ లో మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయాల పై శివశక్తి మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు.డిసెంబర్ 7



నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు.డిసెంబర్ 7న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, విద్యుత్ శాఖకు నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలు ప్రారంభిస్తామని అన్నారు. డిసెంబర్ 8న ఏఐ నగరానికి శంకుస్థాపన, 7 నూతన ఏఐ ఇన్నిసేటివ్, 130 నూతన పౌర సర్వీసులు, కమలాపురం ఫ్యాక్టరీ పునరుద్ధరణ మొదలగు 15 పరిశ్రమలతో ఎమ్ఓయూలు, స్పోర్ట్ యూనివర్సిటీ కు శంకుస్థాపన ఉంటుందని, డిసెంబర్ 9న హైదరాబాద్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని లక్ష మంది మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజాపాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 30 :**కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు జువ్వాడి కృష్ణారావు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఘనం గా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని ఐలాపూర్ రైతు వేదిక వద్ద నిర్వహిం చిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు మాట్లా డుతూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దేశంలో ఎక్కడా కూడా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్క రూపాయి రుణమాఫీ చేశారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు పెద్ద మొత్తంలో వేలాది కోట్ల రుణాలు మాఫీ చేస్తుందని కానీ రైతులను పట్టించుకోదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం రైతులు పేదల పక్షపాతి అని జువ్వాడి కృష్ణారావు అన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగ మణి తో పాటు ఏఈఓలు శ్రీహరి,సమీనా యాస్మిన్, నరేష్, రాఘవేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క సుధీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాపురెడ్డి, అమరేందర్, పల్లపు రాజు, జక్కుల రాజం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శసిందర్ రెడ్డి, సాయి రెడ్డి, కరి పెల్లి అజయ్ రెడ్డి, ముక్కెర రాజేష్, గడ్డం హన్మక్క, పన్నాల లింగారెడ్డి, ఏలేటి జలపతి రెడ్డి, సుమన్ మరుపాక, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, కొత్తపల్లి రంజిత్ రెడ్డి, కుర్మా తిరుపతి, నేమూరి భూమయ్య,కల్లూరు రసూల్, లింబాద్రి నరేష్,జనార్దన్, తెడ్డు విజయ్, పెండెం రమేష్, ముహమ్మద్ నసీర్, మ్యాదరి లక్ష్మణ్, సైదు గంగాధర్, స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# అపస్మారక స్థితిలో ఉన్న మానుబోతు పిల్లను అటవీ అధికారులకు అప్పగించిన గ్రామస్తులు

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని ముక్రాబి గ్రామములో మాజీ సర్పచ్ మారుతీ పంట చేన్ లో మను బోతు పిల్ల దెబ్బలు తగిలి ఉండడంతో బాలు చూసి తన యజమానికి తెలపడంతో మాజీ సర్పంచ్ మారుతి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా ఫారెస్ట్ బిట్ ఆఫీ సర్ బైరు బాయి, గంగమణి లకు మనుబోతు పిల్ల ను గ్రామస్తులు అప్పగించడం జరిగింది.ఇచ్చోడ ఫారెస్ట్ రేంజ్ అధికారి పుండలిక్ చరవాణిలో మాట్లాడుతూ... మనుబో తూ పిల్లను వెటర్నరీ డాక్టర్ చే చికిత్స చేయించి మావల పార్క్ కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# కళ్యాణ లక్ష్మీ షాదీ ముభారక్ చెక్ లను అందజేసిన ఎమ్మెల్యే



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**తెలంగాణ ప్రజాప్రభుత్వం నిరుపేదలైన ఆడబిడ్డల కల్యాణ సహాయర్థంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మీ-షాదీ ముభారక్ పథకాలకు సంబంధించి అర్హులైన సుమారు 61 మంది ఆడబిడ్డలకు ములుగు జిల్లా కలెక్టర్,అధికారు లు మరియు స్థానిక నాయకుల సమన్వయంతో సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన శాసనస భ్యులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్ట ర్ దివాకర్ టీఎస్ వెంకటాపురం మండల అధికారులు పోలీసు అధికారులు, సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు స్థానిక లబ్ధిదారు లు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొ న్నారు.

# సీసీ రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి

## బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతున్న



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 30 :**నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని మహాలక్ష్మి ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు వెంటనే సీసీరోడ్డు పనులు చేపట్టాలని ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరిపోతన్న శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు మంజూరు కావటంతో సదరు కాంట్రాక్టర్ పాతరోడ్డును తొలగించి రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభించ కపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపై ద్విచక్ర వాహనాదారులు గాయాలపాలవుతు న్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వెంటనే సీసీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు

# శిశు మందిర్ లో పోషకులకు అవగాహన సదస్సు



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 30 :**మండల కేంద్రమైన ముధోల్ లోని కోలిగల్లిలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ (నర్సరి నుండి 2వ తరగతి వరకు) పోషకులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పోషకులు ఉత్సాహం గా పాల్గొన్నారు. పోషకులు-ఆచార్యులు అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థుల కృత్యాలు అందరిని ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యా పీఠం నిర్మల్ జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్, జిల్లా కార్యకారిణి సభ్యులు గోపాల్ కిషన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ పాల్గొని మార్గదర్శనం చేశారు. ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ పోషకులు ఇచ్చిన సలహాలు సూచనలు నమోదు చేసుకున్నామని వాటిని పాటించి విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# శిల్పారామంలో అరుణ స్వరూప్ కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేర్లింగంపల్లి (మన వెలుగు) నవంబర్ 30 :** శిల్పారామం మాదాపూర్ పద్మకల్యాణ్ నేతృత్వం లో శంభు కింకిణి నృత్యోత్సవం నిర్వహించడం జరిగింది అరుణ స్వరూప్ కూచిపూడి నృత్య ప్రదర్శనలో మండోద రి శబ్దం, ఎంతచక్కని వాడే,జావళి,డెబీజాని బసు కథక్ నృత్య ప్రదర్శనలో శివ స్తుతి, తీన్ తాల్ , తుమ్రి, తులసి దాస్ భజన్, శోబన మిత్ర దాస్ మణిపురి నృత్య ప్రదర్శన లో సెలబ్రేషన్ అఫ్ లైఫ్ అండ్ వుమెన్ వుడ్ కుమారి సాయి మనస్విని ఆంధ్రనాట్యం ప్రదర్శనతో కళాకారు లందరూ ఎంతగానో అలరించారు. వీరందరికి డాక్టర్ రత్న అసోసియేటివ్ ప్రొఫెసర్ తెలుగు యూనివర్సిటీ, మధు ప్రోగ్రాము ఎగ్జిక్యూటివ్ , దూరదర్శన్, డాక్టర్ రుద్రవరం సుధాకర్ అసోసియేటివ్ ప్రొఫెసర్,తెలుగు యూనివర్సి టీ, రొయ్యురు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ముఖ్య అతిధులుగా విచ్చేసి శనివారం ప్రదర్శించిన కళాకారులను అభినందించారు.

## మాట ఇచ్చాము చేసి చూపించాము..!



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**ఇది ఎక్కడ కాదు నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో గత సంవత్సరం నుండి ఎందరో మంది బాధితులకు అందుబాటులో ఉన్న అంబులెన్స్ ను వేరే చోటుకు తరలించడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు, ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి, నాయకుడికి, అధికారుల దృష్టికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా మారడంతో మేమున్నాము మీకు అండగా అని గ్రామ విడీసీ తన వంతుగా బాధ్యతగా తీసుకొని అంబులెన్స్ ను తిరిగి అప్ప చెప్పాలంటూ ఈ నెల 4 న ఇటీవలే జిల్లా కలెక్టర్ ను కలిసి లిఖితపూర్వకం గా ఇవ్వడంతో సానుకూలంగా స్పందించి జిల్లా వైద్యాధికా రిని ఆదేశించారు.దీంతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు బాసర విడిసి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**అదిలాబాద్ పట్టణ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ నందు.. ప్రముఖ స్వచ్ఛంధ సంస్థ బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అడ్వైసర్ బ్రహ్మ సతీష్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు, నిర్వాసితులకు..ప్రయాణికులకు బ్లాంకెట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాదవ్ శ్రవణ్ నాయక్ న్యాయవాది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ జిల్లాలో ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో..రాష్ట్ర జిల్లా ఎల్లలు దాటి పక్కనే గల మహారాష్ట్ర రాష్ట్రంలో కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సొసైటీ కి ఎప్పుడు వెన్నంటే ఉంటున్న అడ్వైజర్ బ్రహ్మ సతీష్ జన్మదినం సందర్భంగా సమాజ హిత కార్యక్రమాలు చేయాలని గొప్ప సంకల్పంతో పేదలకు,నిర్వాసితులకు సుమారు 30 మంది కి బ్లాంకెట్స్ పంపిణి చేయడం జరిగిందని అన్నారు... ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షు డు అబ్దుల్ అజీజ్, తబరేస్ ,తస్నీరు హేమావతి ప్రసన్న, లింగన్న, వంశీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు రాజకీయ నాయకులు





**ముధోల్ (మనవెలుగు) నవంబర్ 30 :**తానూర్ మండలంలోని దౌలతా బాద్ రైతు వేదికలు శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ లో జరిగినటు వంటి రైతు రుణమాఫీ కార్యక్రమంలో నాలుగవ దఫా కార్యక్రమంలో భాగంగా ఏవో అధికారి మనిషా మేడం ఆధ్వర్యంలో మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో సొసైటీ సింగల్ విండో చైర్మన్ నారాయణ రావు పటేల్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యం లో నూతన మార్కెట్ డైరెక్టర్లు సొసైటీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు నూతన డైరెక్టర్లు తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో మనిషా మార్కెట్ కమిటీ సింగల్ విండో చైర్మన్ నారాయణరావు పటేల్, సొసైటీ డైరెక్టర్ గోవిందరావు పటేల్ , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌల ఖాన్ మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే

## విద్యార్థుల దుస్థితి చూసి దుప్పట్లు పంపిణీ



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :**శనివారం నుంచి బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం చేపట్టాలన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం శనివారం ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండ మండల కేంద్రంలో గల కెజిబివి పాఠశాలలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గురుకుల బాట చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆహారం విషయంలో అధికారులందరు సీరియస్ గా ఉండాలని ఏ మాత్రం నాణ్యత తగ్గిన సహించేదిలేదు అని అన్నారు. ప్రధాన అంశంగా గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల చనిపోతున్న దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ నేతలు రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులాల్లో గురుకుల బాట చేపడుతున్నారు. గురుకుల పాఠశాలలో కనీసం ఆహారం సైతం నాణ్యతగా అందించట్లేదని గురుకుల బాట చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నందున 11 నెలల్లో మొత్తం 52 మంది విద్యార్థులు చనియారని ఇందులో 38 మంది ఫుడ్ ఫాయిజన్ వల్ల చనిపోయారని అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటం అందుకే బీఆర్ఎస్ గురుకుల బాట లో భాగంగా తన సొంత డబ్బులతో పిల్లలకు దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకులపై తిరుగుబాటు చేయడం కోసం ఉద్యమంను బలోపేతం చేద్దాం




**ఖమ్మం ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 30 :** షెడ్యూల్ ప్రాంతాల్లో గిర్జనేతర ల వలసల వల్ల ఆదివాసీల హక్కులకు విఘాతం కల్గుతుందని ఏజెన్సీ ప్రాంతం లో అక్రమ కట్టడాలు,విపరీతంగా జరుగుతున్నాయి, జి ఓ 24ను చట్టం చేసి 29 శాఖలలో ఉద్యోగాలు ఆదివాసీలకు ఇవ్వాలని ఆదివాసి మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల ను నిరోధించడం లో ప్రభుత్వం చొరవ చూపక పోవడం విచారంగా ఉందని,వనరుల దోపిడీ జరుగుతున్న ఆదివాసీ చట్టాలను అమలు చేసి కాపాడాల్సిన ప్రభుత్వం ఎక్కడ చిత్తశుద్ధి చూపడం లేదని ఐటిడీఏ లు నిర్వీర్యం చేసిన పాలకుల పై అందుకే ఆదివాసీలు ఉధృతం హక్కులు,చట్టాలను అమలు చేసే దిశగా ఆదివాసీ ప్రజా పోరాటాలు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నిర్వహించి ఉద్యమం ను బలోపేతం చేసి ప్రభు త్వంపై తిరుగుబాటు చేసేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య, కో కన్వీనర్స్ సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,గోడం గణేష్ లు పిలుపునిచ్చారు. జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగి మహాసభ కార్యక్రమంలో ముందుగా తుడందెబ్బ నాయకుడు ఉయి క సంజీవ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఉయిక అబ్బయ్య ల అకాల మరణం కు మౌనం పాటించి సమావేశంను నిర్వ హించడం జరిగింది ఈ మహా సభ లో రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ల పైన వలస వాదులు కొనసాగిస్తున్న ధమనకాండ ను ఎదురుకుంటూ ఆదివాసీ సమాజ పరిరక్షణ కోసం నిరంత రం ఉద్యమాలను క్షేత్ర స్థాయిలో నిర్మాణత్మకంగా కార్యా చరణను చేయడం జరుగుతుందని భారత రాజ్యాంగ%శీ% లోని ఆదివాసీలకు బకల్పించబడిన 1/70, పేసా,అటవీ హక్కుల చట్టం ను ఖచ్చితంగా అమలు చేసే దిశగా ఎస్టీ జాబితానుండి తొలగింపు ఏజెన్సీ లో కి వలస విధానం ను అరికట్టాలి,జిఓఎంఎస్ నంబర్ 3 ను చట్టం చేసి ఏజెన్సీ లో 100 శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని డిమాండ్స్ తో పోరాటాలనుఉధృతం చేయాలనీ ఆదివాసీ ల ఓట్లతో ప్రజా ప్రతినిధులుగా చలామణి అవుతూ ఆది వాసీలకు ఎలాంటి న్యాయం చేయడానికి ఆలోచన చేయక పోవడం విచారకరంగా ఉందని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా తుడుందెబ్బ ఉద్యమం ద్వారా ప్రతిఘటనా చేయాలనీ పిలుపునిచ్చారు ఆగబోయిన రవి ఈసం నర్సింగ రావు, గుర్రాల రవీందర్,మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ అట్టం సుభద్ర,సిద్దబోయిన సంజీవ్,దారబోయిన రమేష్ లు ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ లు కల్తీ రాంప్రసా ద్,పాయం లక్ష్మి నర్సు బాడీశ మోహనరా వు,తాటి లక్ష్మణ్ వర్స నర్సింహా రావు,కోరం కృష్ణ,మడవి నాగేంద్ర బాబు, ఊకే రామకృష్ణ,తెల్లం సురేష్,ఈసాల వెంకటేశ్వర్లు,కత్రం స్వామి పాయం దుర్గారావు,ఈసం భాస్కర్,సున్నం శోభన్,పూనెం శారద,వర్స రామస్వామి కుర్సం కుమార్ లు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో ఆదర్శంగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు





## కాంగ్రెస్ పాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులు అస్తవ్యస్తం

**జగిత్యాల బ్యూరో (మన వెలుగు) నవంబర్ 30 :**బీఆర్ఎస్ గురుకులల బాట కార్యక్రమంలో భాగంగా రాయకల్ మండలం అల్లిపూరు గ్రామం లోని బిసి సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన కోసం బిఆర్ఎస్ నాయకుల తో కలిసివెళ్తున్న సందర్భంగా పాఠశాల గేట్లకు తాళం వేసి పాఠశాల ఆవరణంలోకి వెళ్లకుండా గేట్లకు తాళం వేసినం దుకు గేట్ల ముందు కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసి అనంతరం ప్రహరీ గోడ నిర్మాణం పనులు పరిశీలించి విద్యార్థుల వసతులు మరియు మధ్యాహ్న భోజనం ను పరిశీలించి సమస్యలు తెలుసుకున్న దావ వసంత.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 36 మంది విద్యార్థులు చనిపోయారు, దాదాపు 500 మంది విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యారు.ఇలా 36 మంది విద్యార్థుల మరణాలకు కారణం రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహిం చని ప్రభుత్వానికి ఉసురు తప్పదు.గురుకులాల్లో పేద పిల్లల ప్రాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రక్షణ లేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నాసిరకమైన భోజనాన్ని పిల్ల లకు పెట్టడంతో వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల విద్యావ్యవ స్థను రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోంది. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి తెలంగాణలో గురు కులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లల సంక్షేమం ఎవరికీ పట్టనట్టుగా ఉందన్నారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా గురుకుల పాఠశాలల్లో చదువుకునేందుకు అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ కలిపి 1,022 గురుకులాలను నెలకొల్పింది. అందులోనూ అత్యంత వెనకబడిన, అనాథ బాలలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేసి విద్యాప్రవేశా లను కల్పించింది. డిగ్రీ వరకు ఉచితంగా ఉన్నతవిద్యను అందించింది. అట్టడుగువర్గాల్లో అక్షరకాంతులను నింపు తూ, నవ, విద్యాతెలంగాణ నిర్మాణానికి బాటలు వేసింది. కెసిఆర్ పరిపాలనలో గురుకుల పాఠశాలల్లో పిల్లలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు గురుకులాల్లో చదువుకునే ఒక్కో విద్యార్థిపైన లక్షా 20 వేలు ఖర్చు చేసి ఉన్నత విద్యను అందించామని అన్నారు.ఈ కార్యక్రమం లో రాయికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , మండల మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్, మాజీ సర్పంచులు నీరటి శ్రీను , కొంపెల్లి రాజమౌళి, మాజీ ఎంపిటిసి దొంతి నాగరాజు, నాయకులు మోర వెంకటేశ్వర్లు, అనుమల్ల మహేష్,కంటే గంగారాం , మండల మైనార్టి సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, బిఆర్ఎస్ నాయకులు జగదీష్ , సంజీవ్, ముదం శ్రీను, జలపతిరెడ్డి, రాజారెడ్డి , ఆశాలు, బలరాం,రెండ్ల రాజం, బక్కన్న, శ్రీను , కోరపు రాజం, చంద్ర గౌడ్, మల్లయ్య , రాజేశం తదితరులు పాల్గొన్నారు

# మొక్కుబడిగా 'కాప్' సదస్సులు




ప్రపంచం మొత్తం మీద అసాధారణ వాతావరణ పరిణామాలకు తోడు ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధం ఫలితంగా తలెత్తిన ఇంధన సంక్షోభం, బొగ్గుపులుసు వాయువుల వెల్లువను తగినంతగా ప్రపంచ దేశాలు కట్టడి చేయలేకపోతున్నాయి. భవిష్యత్తులో భూగోళాన్ని ఎలా పరిరక్షించుకోవాలన్న ప్రధాన అంశాలు చర్చించేందుకు ఏటా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వాతావరణ 'కాప్' సదస్సులు మొక్కుబడిగా సాగుతున్నాయి తప్ప అనుకున్న లక్షాలను సాధించడం లేదు.

వాతావరణ మార్పులను నివారించడానికి ఎలాంటి ప్రణాళికలు చేపట్టాల్సి ఉంటుందో సదస్సులోని సభ్యదేశాలు తప్పనిసరిగా చర్చించవలసి ఉంటుంది. ఆ మేరకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉన్నా అగ్రదేశాలు ఈ విషయంలో అంటీఅంటనట్టు వ్యవహరిస్తున్నాయి.

ఇప్పుడు కాప్ 29 సదస్సులో కూడా అగ్రదేశాలు నిధుల కేటాయింపు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం స్పష్టమైంది. అజర్‌బైజాన్ రాజధాని బాకు వేదికగా ఐక్యరాజ్యసమితి కాప్ 29 పర్యావరణ సదస్సులో దాదాపు (నవంబర్ 11 నుంచి 24 వరకు) 14 రోజుల పాటు సాగిన చర్చలు అనుకున్న లక్షాల సాధన విషయంలో అసంతృప్తినే మిగిల్చాయి. వాతావరణంలో ప్రతికూల మార్పులపై పోరాడేందుకు వర్ధమాన దేశాలకు ధనిక దేశాలు అందజేయాల్సిన ఆర్థిక సాయం 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. పదేళ్లపాటు ప్రతి సంవత్సరం 300 బిలియన్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంపన్న దేశాలు నిధులు సమకూర్చాలని కాప్29 సదస్సు చేసిన తీర్మానంపై భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఏటా 300 బిలియన్ డాలర్లు చాలవని, కనీసం 1.3 ట్రిలియన్ డాలర్లయినా ఇవ్వాలని వాదించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏటా ఎదుర్కొంటున్న వాతావరణ బీభత్సం, ఇతర సమస్యల సవాళ్లతో పోలిస్తే 2035 వరకు ఏటా కేటాయించే ఈ 300 బిలియన్ డాలర్ల మొత్తం చాలా అల్పమైనదని భారత్ విమర్శించింది. అయితే అగ్రరాజ్యం అమెరికా మాత్రం 300 బిలియన్ డాలర్ల వాతావరణ నిధి తీర్మానం ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించింది.

2015లో ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో కాప్ సదస్సులో ఆమోదించిన 1.5 డిగ్రీల సెల్సియస్ స్థాయికి ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించే లక్షం ఈనాటికీ సాంకేతికంగా చూసినప్పుడు సాధ్యమేనని, ఐతే రాబోయే పదేళ్లలో మాత్రం వాతావరణంలో కలుషిత వాయువులను గణనీయంగా తగ్గించుకోవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి సూచించింది. ఆనాడు పారిస్ ఒప్పందంపై 200 దేశాలు సంతకాలు చేశాయి. పరిస్థితులు ఇలాగే ఉంటే ఈ శతాబ్దాంతానికి వాతావరణంలో ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల సెల్సియస్‌కు పెరుగుతాయని తాజా అంచనాలు చెబుతున్నాయి. 2023లో 57.1 గిగా టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ వాయువుల వరకు ప్రపంచ ఉద్గారాలు రికార్డు స్థాయిలో చేరుకున్నాయి. ఇవి 2022 నాటికన్నా 1.3 శాతం ఎక్కువ. వీటిలో 77% జి20 దేశాల నుంచే వెలువడుతున్నాయి. ఈ ఉద్గారాలను తక్షణం నిరోధించలేకుంటే 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ సెల్సియస్ వరకు భూతాపాన్ని అదుపు చేయాలన్న పారిస్ సదస్సు ఒప్పంద లక్షం కొన్నేళ్లలోనే కనుమరుగైపోయే ప్రమాదం ఉంటుంది. వాతావరణ మార్పుల కట్టడికి కట్టుబడి ఉండటం ఎంతో వ్యయంతో కూడుకున్న లక్షం.దఅందుకు వర్ధమాన దేశాలకు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తామని అభివృద్ధి చెందిన దేశాలు 2009 కొపెన్‌హెగెన్ వాతావరణ సదస్సులో ప్రతిజ్ఞ చేసినా, అది ఇంతవరకు సరిగ్గా అమలు కాలేదు. అలాగే కాప్ 26 సదస్సులో శిలాజ ఇంధనాల వినియోగాన్ని విడిచిపెట్టాలన్న ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి.

ఈ నిర్ణయాన్ని కొంతవరకు పట్టించుకోకుండా పక్కన పెడితే బాగుంటుందని సౌదీఅరేబియా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు ఐక్యరాజ్యసమితిని పరోక్షంగా అభ్యర్థించాయి. ఈ సమస్యను నీరు గార్చాలని కోరుతూ ప్రభుత్వాల నుంచి, కంపెనీల నుంచి, మరికొన్ని సంస్థల నుంచి దాదాపు 3200 అభ్యర్థనలు వచ్చాయి. మొత్తం మీద శిలాజ ఇంధనాల వినియోగాన్ని అంత తొందరగా తగ్గించవలసిన అవసరం లేదన్న అభిప్రాయంలో అమెరికా తదితర అగ్రదేశాలు ఉన్నాయి. బొగ్గు వినియోగాన్ని బాగా తగ్గించాలన్నదే కాప్ సదస్సుల ప్రధాన అజెండా అయినప్పటికీ ఆ మేరకు బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలను మూసివేయడానికి ఆస్ట్రేలియా తదితర దేశాలు ముందుకు రావడం లేదు.

బొగ్గు నుంచి వెలువడే వాయువులను శూన్యస్థాయికి తీసుకురావాలన్న ప్రతిపాదనకు అగ్రదేశాలు మొగ్గు చూపడం లేదు. 2030 నాటికి అడవుల నిర్మూలనను పూర్తిగా అరికడతామని ఆస్ట్రేలియాతోపాటు మరో 123 దేశాలు కాప్ 26 సదస్సులో ప్రమాణ పత్రం పై సంతకాలు చేశాయి. అంతకన్నా ముందు కూడా ఇలాంటి ఒప్పందాలు అనేకం జరిగాయి. ఇవి అమలులోకి రానప్పుడు ఫలితం ఏముంటుంది? హిమాలయాలు వంటి సున్నిత ప్రాంతాల్లో అడవులను నరికి వేయడం, నిర్మాణాలు చేపట్టడం ఫలితంగా తీవ్ర వైపరీత్యాలు సంభవిస్తుండటం మనకు నిత్యం అనుభవమవుతున్నాయి. ఆసియా మొత్తం మీద అటవీ భూములు తగ్గిపోగా, అభివృద్ధి నిర్మాణాల పేరుతో అటవీ భూముల పరిరక్షణ చట్టాలనే మార్చి వేస్తున్నారు. ఇవన్నీ పరిశీలిస్తే ఇంతవరకు జరిగిన వాతావరణ సదస్సులు ప్రమాణ పత్రాలకే పరిమితమైన మొక్కుబడి సదస్సులుగా మిగిలిపోయాయి.